విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 26, నవంబర్ 2023

# గైర్హాజరైన విద్యార్థులపై దృష్టి సారించాలి

**విశాలాంధ్ర - నంద్యాల :** జిల్లాలోని అన్ని మండలల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో బడి ఈడు పిల్లల నమోదు సర్వే 100 శాతం పూర్తయిందని, ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి జిఇఆర్ సర్వే మీద 3వ పార్టీ టీమ్ ద్వారా వెరిఫికేషన్ జరగనున్న నేపథ్యంలో పాఠశాలలకు గైర్హాజరవుతున్న పిల్లలను తిరిగి పాఠశాలలకు పంపాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సామూన్ సంబంధిత విద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యార్థుల గైర్హాజరు, తాత్కాలికంగా వలస వెళ్లిన విద్యార్థుల వెరిఫికేషన్ పై ఎంపీడీవోలు, ఎంఈవోలు, మండల విద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో 6 నుండి 18 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లల నమోదు వంద శాతం పూర్తయినప్పటికీ గత 15 రోజుల నుండి దాదాపు 17,900 మంది పిల్లలు పాఠశాలలకు రావడంలేదని సర్వేలో వెల్లడైన నేపథ్యంలో సంబంధిత మండల పరిధిలోని ఎంఈఓలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ప్రోత్సహించి పిల్లలను పాఠశాలలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే తాత్కాలికంగా వలస వెళ్లిన కుటుంబాలు, గత సర్వేలో మిస్సయిన కుటుంబాలలోని పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించే గురుతర బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఇఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం సుబ్బారెడ్డే టీడీపీ అభ్యర్థి- మల్లెల రాజశేఖర్

**విశాలాంధ్ర - డోన్ రూరల్:** డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి అని నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఒకటికి రెండు సార్లు సుబ్బారెడ్డిని నియోజకవర్గ ఇన్చార్జ్ మాత్రమే కాకుండా ఎమ్మెల్యే అభ్యర్థి అని కూడా ప్రకటించారని గుర్తు చేశారు. కెఇ ప్రభాకర్ తన పుట్టినరోజు సందర్భంగా తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా చేసిన ప్రకటనకు వివరణ ఇస్తూ ఈసమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం బీసీ సంఘం నాయకులు నాగేశ్వర యాదవ్, మురళీకృష్ణగౌడ్, వలసల రామకృష్ణ మాట్లాడుతూ కోట్ల, కేఈ కుటుంబాల సహకారంతోనే చంద్రబాబు నాయుడు ప్రజలలో నమ్మకం, పోరాట పటిమ కలిగిన సుబ్బారెడ్డిని నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.
ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అర్ఈ రాఘవేంద్ర,వెంకట్ నాంపల్లి శ్రీనివాసులు యాదవ్, లక్ష్మీ నారాయణ యాదవ్ ,నాగేశ్వర యాదవ్, వెంకట రాముడు తదితర టీడీపీ నాయకులున్నారు.

# రైతన్నల కళ సాకారమవుతున్న వేళ
## ప్రారంభమైన వరి పంట నూర్పుడి

**విశాలాంధ్ర-అవుకు :** అవుకు జలాశయం ఆయకట్టు రైతులు వరి కోతల ప్రారంభించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నడుమ ఎస్ ఆర్ బి సి కాలువకు నీరు వస్తుందో రాదో అన్న సందేహాలు నడుమ వరి నాట్లు వేసిన రైతులు వరి కోతల ప్రారంభం కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్లో మండలంలో 12,200 ఎకరాలు వరి పంటను సాగు చేస్తున్నారు. కానీ సకాలంలో వర్షాలు కురువక పోవడంతో కాల్వకు నీళ్లు రావు రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారులు చెప్పడంతో మండలంలో 7,511 ఎకరాలు మాత్రమే వరిసాగు చేశారు. పంటసకాలంలో చేతికి రావడమే కాక అధిక దిగుబడి రావడంతో రైతన్నలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు 40 నుండి 45 బస్తాల వరకు దిగుబడి రావడమే కాక గతంలో ఎన్నడూలేని విధంగా బస్తా రూ.2వేల పైన రేటు ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎకరా పశుగ్రాసం రూ.6వేలు నుండి 6500 వరకు ధరపలుకుతుందన్నారు. అనంతపురం జిల్లా నుండి రైతులు పశుగ్రాసం కోసం అవుకు ప్రాంతానికి రావడంతో పశుగ్రాసానికి మరింత డిమాండ్ పెరిగిందని రైతుల పేర్కొంటున్నారు. రబీ సీజన్లో వరి పంట వేయరేమోనన్న అనుమానాలతో, వరి,పశుగ్రాసం ధరలు పెరిగాయని రైతులంటున్నారు. ఏది ఏమైనా అధిక వర్షాలతో గత ఏడాది తీవ్రంగా నష్టపోయిన వరి రైతన్నలు ప్రస్తుతం మంచి దిగుబడి రావడంతో ధర కూడా లాభసాటిగా ఉండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైమ్ 2.0 విధానాన్ని రద్దు చేయాలి

**విశాలాంధ్ర-అవుకు :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్2.0 విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతి లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలని అవుకు దస్తావేజులేఖరులు అన్నారు. ఈ మేరకు అవుకు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజులేఖరులు చేపట్టిన పెన్డౌన్ కార్యక్రమం మూడవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కార్డు ప్రైమ్ 2.0 విధానం వల్ల ప్రజలు ఎంతగానో నష్టపోతున్నారని అన్నారు. ఈ విధానం వల్ల ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న దస్తావేజులేఖరులు రోడ్డున పడడం ఖాయమని అన్నారు. గత మూడు రోజులుగా అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజులేఖలు నిర్వహిస్తున్న పెన్ డౌన్ కార్యక్రమం వలన రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు జరిపి దస్తావేజులేఖర్ల కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాంప్ వెండర్ బండి సత్యం, దస్తావేజు లేఖర్లు చలమారెడ్డి, మద్దిలేటి స్వామి, సురేష్, మధు, అరవిందులు పాల్గొన్నారు.

## 30న ముఖ్యమంత్రి అవుకు రాక

**విశాలాంధ్ర-అవుకు :** ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవుకు కు వస్తున్నట్లు జల వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మెట్టుపల్లి వద్ద నిర్మాణం జరుగుతున్న రెండవ సొరంగ నిర్మాణం పనులు పూర్తి కావడంతో జాతికి అంకితం చేయడానికి వస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిపాడ్ కు అనువైన ప్రదేశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## వరి ధాన్య దొంగలు అరెస్ట్

**విశాలాంధ్ర -రుద్రవరం :** మండలంలోని కొత్త వెలగలపల్లె గ్రామ సమీపంలో 20 బస్తాల వరి ధాన్యాన్ని దొంగిలించి నందుకుగాను నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాల మేరకు కొండమాయ పల్లె గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి అనే రైతు తన వరి వంటను కోసి పాత వెలగలపల్లి చెరువు అలుగు ప్రాంత సమీపంలో ఆరబెట్టుకోవడం జరిగిందన్నారు. ఇది గమనించిన అదే గ్రామానికి చెందిన నందివర్ధన్, దస్తగిరి, మనోజ్, నరసింహ అనువీరు రాత్రి సమయంలో ట్రాక్టర్ను తీసుకొని పోయి 20 బస్తాలు విలువ చేసే వరి ధాన్యాన్ని ట్రాక్టర్లో పోసుకొని వెళ్లడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న రైతు భాస్కర్రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

**విశాలాంధ్ర- కోవెలకుంట్ల:** మండల కేంద్రమైన కోవెలకుంట్ల శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఎన్ ఎం డియు ఆపరేటర్లు, డీలర్లు రేషన్ బియ్యాన్ని వంద పంపిణీ చేయాలని తహసీల్దార్ పుష్పకుమారి సూచించారు. రేషన్ డీలర్లు, ఎన్ఎండీయూ ఆపరేటర్లకు సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. 1 నుంచి17 లోపు ప్రతి ఒక్కరికి రేషన్ పంపిణీ చేయాలన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎండీయూ ఆపరేటర్లు ఇంటింటి వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నారు. నిల్వల వివరాలు ఎప్పటికప్పుడు సూచిక బోర్డులో ఉంచాలన్నారు.కార్యక్రమంలో వీఆర్వో చెన్నయ్య, బాల మదిలేటి, ప్రవీణ్, రేషన్డీలర్లు, ఆపరేటర్లు ఉన్నారు.

## ఘనంగా నామకరణ మహోత్సవం

**విశాలాంధ్ర- నందికొట్కూరు :** నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరులోని హాజీనగర్లో రాచపూడి సరోజమ్మ, రాచపూడి బాబు ప్రసాద్ల ఏకైకమనవరాలు నామకరణ మహోత్సవ కార్యక్రమం శనివారం బంధుమిత్రుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ యువ నాయకులు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య సన్నిహితుడు ఎక్కలదేవి చంద్రమౌళి హాజరై ఆచిన్నారిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో నాగటూరుడా.వెంకటేష్, రవికుమార్, మధుబాబు, ప్రసాద్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నేడు ఆకాశ మహాదీపోత్సవం

**విశాలాంధ్ర- బనగానపల్లె :** మండలంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మహా స్థూపంపై అఖండ జ్యోతి ప్రజ్వలన చేస్తున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో అంగరంగ వైభవంగా అఖండ జ్యోతి ప్రజ్వలన జరుగుతున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి ఆయన సతీమణి ఉమామహేశ్వరమ్మలు శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న ఆకాశ మహా దీపోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు.

## అయోధ్య పవిత్ర అక్షింతల శోభాయాత్ర

మహోన్నత పుణ్యస్థలి శ్రీఅయోధ్య రామచంద్రుల వారి శుభాశీస్సులతో కూడుకున్న పవిత్ర అక్షింతలు శోభాయాత్ర శనివారం సాయంత్రం మేళతాళాల మధ్య వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.బనగానపల్లె విశ్వహిందూ పరిషత్ ప్రఖండ, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు నంద్యాల నుంచి తీసుకరాగా వాటిని పవిత్రంగా కొండపేటలోని చింతమాను మఠంలో చేర్చారు. ఎంపీడీవో కార్యాలయం, గాంధీ విగ్రహం నుంచి భాజా భజంత్రీలతో ప్రారంభమైన ఈశోభాయాత్రలో పెద్దఎత్తున హిందూబంధువులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో విహెచ్పి ప్రఖండ కార్యదర్శి గెలగానే ఓబుల్ రెడ్డి, సమరసితా సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ లాయర్ మాధవరెడ్డి, లాయర్ జగన్మోహన్రెడ్డి, విహెచ్పి హిందూ బంధువులు రమణారెడ్డి, నాగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పాలన సాగుతుంది

**విశాలాంధ్ర - నంద్యాల :** అర్హతే ప్రామాణికంగా, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నంద్యాల 10వ వార్డు కల్పనా సెంటర్ లో182వ రోజు శనివారం ఉదయం పర్యటించారు. ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ మజీద్, వైసీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నర సంవత్సరంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఏమైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పాలన సాగుతుందని అది చూసిన తెలుగుదేశం నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని త్వరలో వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్స్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్స్ శాదిక్ భాష, కలాం భాష, సమ్మద్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా,వైసిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది అధికారులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాటసాని పై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**విశాలాంధ్ర-బనగానపల్లె :** పట్టణంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్రెడ్డి పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక బస్సు యాత్రలో మహిళలను కింద కూర్చుని పెట్టడమే కాక వారికి త్రాగునీరు, మజ్జిగ ఇవ్వ కుండా ఇబ్బందికి గురి చేయడమే కాక 400, 500 కుర్చీలు ఏర్పాటు చేయడం చేతకాలేదన్నారు. ఆమీటింగులో బనగానపల్లె నియోజకవర్గంలో 3000 కోట్లు అభివృద్ధి సంక్షేమం జరిగిందని చెప్పినట్లు సాక్షి పత్రికలో వచ్చిన పేపర్ క్లిప్పింగులను విలేకరులకు చూపిస్తూ మరల 1700 కోట్లతో అభివృద్ధి జరిగిందని మాట మార్చిన చరిత్ర ఎమ్మెల్యే దని పేర్కొన్నారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో వాలంటీర్లు 400 మరియు 500 చెప్పడం జరిగిందని 1500 వాలంటీర్లు ఉన్నారని దీనిపై ఎమ్మెల్యేకు స్పష్టత లేదని ఎద్దేవా చేశారు. నేను వ్యాపారంలో సంపాదించానని పలుమార్లు విమర్శలు చేస్తున్నారు సంపాదించి ప్రజల కోసం వాటర్ ప్లాంట్లు కట్టడం పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మీలాగా పట్టణంలో కానీ నంద్యాల, కర్నూలులో, కానీ హైదరాబాద్లో కాని పెద్ద పెద్ద భవంతులు కట్టడం కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర కమిషన్లు తీసుకున్న చరిత్ర తనది కాదన్నారు. అలాగే కేడిసి బ్యాంక్ స్థలంలో తన ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీలకు షాపులు ఇస్తే వాటిని పడగొట్టి బార్ నిర్మించడమే కాక బిల్డింగులు కూడా ఏర్పాటు చేశారని విమర్శించారు. తను జుర్రెలు వాగు కబ్జా చేశానని పలుమార్లు చెప్పడం జరుగుతుంది అయితే మీ ప్రభుత్వంలో కొలిపించి కబ్జా గురైనట్లయితే మార్క్ ఇవ్వాల్సిందిగా పేర్కొన్నారు. 2014లో ఇళ్ల స్థలాలు పట్టా ఇవ్వకుండా తను కోర్టుకు వెళ్ళినట్లు చెప్పడం జరిగిందని మరి తన కోర్టుకు వెళితే 3000 ఇళ్ల పట్టాలు ఎమ్మెల్యే పంచినట్లు చెప్పుకుంటున్నారని ఆ స్థలాలు ఎక్కడ ఉండేది కూడా నేటికీ తెలియడం లేదనరు. అలాగే ఇప్పుడు తన పీఏ తన అనుచరులు బఫర్ జోన్ వదిలివేసి డివ్ ద్వారా ఇళ్ల స్థలాలు ఇవ్వవలసిందిగా కలెక్టర్ గారికి మేమరాండం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ను అధికారులను సలాలు పరిశీలించుటకు రాకుండా అడ్డుకొని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రామకో సిమెంట్ ఫ్యాక్టరీ తో రైతుల కొరకు రెండోసారి రూ.32 కోట్ల రూపాయలు డబ్బులు ఇప్పించిన చరిత్ర తనది గుర్తు చేశారు. ఇండోర్ స్టేడియం కాటసాని హయాంలో 70% పూర్తి చేస్తే తన తన ప్రభుత్వంలో 30% పూర్తిచేసి పెండికంటి వెంకట సుబ్బయ్య పేరు పెట్టడం జరిగిందని నీలాగా కక్షగట్టి పక్కన పెట్టడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తనకు తెలియదన్నారు.

2019 వ సంవత్సరం జగన్ గాలిలో పక్కనున్న ప్రాంతాల్లో 30000 వేల నుండి 40000 మెజార్టీ వస్తే బనగానపల్లెలో ఎమ్మెల్యేకు కేవలం 12,700 ఓట్లు మెజార్టీ మాత్రమే వచ్చిందని గుర్తు చేశారు. నియోజవర్గ ప్రజలు నీ మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

# సాధికార యాత్రకాదు.. శిల్పా అహంకార యాత్ర
## మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి

**విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్:** ఆత్మకూరులో వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర తుస్సు యాత్రగా మిగిలిపోయిందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. నాఎస్సీలు, నాఎస్టీలు, నా మైనార్టీలు అంటూ సాగించిన యాత్రలో ఒక్కరైనా వారి చేసిన మేలు ఏమిటో చెప్పరా అని ప్రశ్నించారు. అంజాద్ బాషకు మంత్రి ఇస్తే మైనార్టీలకు న్యాయం చేసినట్లా.. అదిమూలపు సురేష్ కు పదవి ఇస్తే దళితులకు న్యాయం జరిగినట్లా అని ప్రశ్నించారు. వారు ఆయా సామాజిక వర్గాలకు ప్రతినిధులు కాదు, జగన్ బినామీలు అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక దళిత, గిరిజన, బిసి, మైనార్టీ పథకాలను తుంగలో తొక్కి నేడు సామాజిక సాధికార యాత్ర అంటూ జగన్ భజన చేస్తున్నారు అని మండిపడ్డారు.
ఇదే శ్రీశైలం నియోజక వర్గంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, తన అనుచరులు కలిసి వర్ధన్ బ్యాంక్ పేరిట దళితులను మోసం చేసి కొట్టేసిన రూ.40 కోట్ల కుంభకోణం మంత్రులకు కనపడలేదా అని ప్రశ్నించారు. అన్ని తప్పుడు మాటలు మాట్లాడుతూ.. ప్రజలను ఎంతకాలం మభ్యపెట్టలేరు అని, వైసిపి పని, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కథ ముగిసింది అని అన్నారు.

### కార్తీక్రెడ్డి ఒళ్ళు జాగ్రత్త

సామాజిక సాధికార యాత్ర లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పై ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు చేసిన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే బుడ్డా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దమ్ముంటే వేల్పనురుకు వచ్చి తనను ఊరు విడిపించాలని లేదా వారి వద్దకే వస్తానని సవాల్ విసిరారు. కమిడియన్లా కాక హీరోలా చేసిన సవాల్ను స్వీకరించాలన్నారు.
తప్పుడు కూతలు కూస్తే ఒళ్ళు పగిలేలా తండ్రి కొడుకులను తరిమి కొట్టాలల్సిన పరిస్థితి వస్తుందని బుడ్డా హెచ్చరించారు.

## భూమిని కాపాడుకునే బాధ్యత మన అందరిదీ

**పాణ్యం-విశాలాంధ్ర:** భూమిని, పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని ఆర్జీయం విద్యాసంస్థల అధినేత డా.ఎం శాంతి రాముడు పేర్కొన్నారు. కళాశాలలో శనివారం ఐఈఈఈ ఆధ్వర్యంలో ఉమాంగ్ 2కె 23, అనంతపురం జోనల్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో క్లీన్ అండ్ గ్రీన్ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తీసుకునే జాగ్రత్తల వలన భవిష్యత్తు తరాలకు మంచి జరగాలన్నారు. సోలార్, విండ్ పవర్ తో తయారయ్యే విద్యుత్ వలన కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ అంశాలపై విద్యార్థులు పరిశోధనలు చేసి భావితరాలకు ఉపయోగపడాలని కోరారు.తెలుగు రాష్ట్రాలలో ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల మొదటి స్థానంలో ఉందన్నారు. 13 చాప్టర్లు, రెండు కౌన్సిల్ లు, మహిళా ఇంజనీరింగ్ విభాగాలు నిర్వహించి కళాశాల ప్రథమ స్థానానికి చేరేలా కృషి చేసిన డైరెక్టర్ డా. అశోక్ కుమార్, డా.నరసింహులు అభినందించారు.

## చంద్రబాబువి మాటలు తప్పా చేతలేవీ

**విశాలాంధ్ర- బేతంచర్ల :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మాటలు చెప్పడమే తప్పితే చేతల్లో ఉండదని, ఒక సారి మాట చెప్తే చేసేది జగన్మోహన్రెడ్డి మాత్రమేనని శనివారం 4వ సచివాలయం ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు.రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం ప్రారంభిం చిన అనంతరం బుగ్గన మాట్లాడుతూ మరొక్కసారి ప్రజల్ని మోసం చేయడానికి పచ్చ బ్యాచ్ వస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు.గత ఐదేళ్లలో వారే పరిపాలించినా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కరోనా మహమ్మారిని సైతంతట్టుకొని ప్రజా సంక్షేమాన్ని అలవోకగా అమ లు చేస్తున్నామని, టిడిపి నాయకులు అక్కసు ఎల్లగక్కడమే తప్పితే వారి ఆరోపణల్లో పస లేదన్నారు. ప్రజలు విజ్ఞతతో మన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. మరోమారు మీరు విజ్ఞత చూపించాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. పచ్చబ్యాచ్ ముఠా రాజ్య మేలుతే ఇంత సంక్షేమాని చూడబోరని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# నంద్యాల చెరువుకట్ట పార్కు ప్రారంభించిన నేతలు

**విశాలాంధ్ర - నంద్యాల:** రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 1.26 కోట్ల వ్యయంతో నిర్మించిన సంద్యాల పట్టణ శివారుల్లోని చిన్న చెరువుకట్ట పార్కును శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామున్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, పర్యాటకశాఖ అధికారులు సత్యనారాయణ, గ్రీన్కో ప్రాజెక్ట్ ఇంజనీర్లు, వివిధ శాఖల డైరెక్టర్లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ప్రతి వారు టీవీలకు, సెల్ఫోన్లతో తపు విలువైన కాలన్ని గడుపుతున్నారని, ప్రకృతి మనకు అందించిన అహ్లాదకర వాతావరణాన్ని అస్వాదించలేక పోతున్నారన్నారు. పిల్లల శారీరక ఎదుగుదలకు అట స్థలాలు, పార్క్ లు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో నంద్యాల పట్టణం చిన్న చెరువు కట్ట ప్రాంతంలో నూతనంగా అన్ని హంగులతో పార్క్ ను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ వీక్ ఎండ్లో నంద్యాల ప్రజలు పిల్లలతో, కుటుంబాలతో గడిపేందుకు గతంలో ఎటువంటి పార్క్ లేక పోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేదన్నారు. నగరాలకు ధీటుగా నంద్యాలలో గ్రీన్కో వారి సహకారంతో పార్కు నిర్మించామని, ఈ పార్క్ నందు బోటింగ్, రెస్టారెంట్ అద్భుతమైన పచ్చని, చల్లని వాతావరణం ఎంతో సంతోషాన్ని ఆహ్లాదాన్ని అందిస్తుందన్నారు.

## టీడీపీ నాయకులపై ఆరోపణలను ఖండిస్తున్నాం

**విశాలాంధ్ర - వెలుగోడు :** వైసీపీ నాయకులు ఆత్మకూరులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేశారు.ఇది ఎంత మాత్రం తగదని మైనార్టీ నాయకులు శిరివెళ్ల రజాక్ శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా రాష్ట్రంలోని మైనార్టీలకు ఒక్కపని చేయలేదని,బడుగు వర్గాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ఎండగట్టారు. నంద్యాలలో శిల్పా కుటుంబం రాజకీయం చేసేటప్పుడు ఇద్దరు ముస్లిం ఆడపిల్లలను పాడుచేసి చంపి శ్యామకాల్వలో పడేసిన చరిత్ర మీది కాదా? అధికారా న్ని అడ్డం పెట్టుకొని హత్యలో ప్రధాన ముద్దాయి మీబామ్మర్ది కొన్ని రోజులు తప్పిం చుకొని ఇపుడు లీడర్గా చలామణి అవుతున్నాడని సూటిగా ప్రశ్నించారు. అన్న కుమారులు నంద్యాలలో అబ్దుల్సలాం కుటుంబాన్ని హింసించి రైల్వేట్రాక్పై ఆత్మహత్య చని పోవడానికి కారణం మీరూ కాదాని నిలదీశారు. ఎమ్మెల్యే శిల్పా ముస్లిం సమాజానికి ఒక్క శాశ్వత పనిచేయలేదు. చేసినట్లు నిరూపిస్తే పార్టీ వదిలి మీవెంట నడుస్తా అని సవాల్ విడిచారు. బుడ్డా రాజశేఖరరెడ్డి పేదలకు 2వేల మందికి ఇంటి పట్టా లు తయారు చేస్తే, ఎన్నికలు వచ్చి ఆగిపోతే అవి మీ నాయకులకు అప్పనంగా విలువైన స్థలాలు అప్పగించావు అని విమర్శించారు.

## లింగ వివక్షతను రూపుమాపుదాం..!

**విశాలాంధ్ర - జూపాడుబంగ్లా :** లింగ వివక్షతను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపిఎం అంబమ్మ తెలిపారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో లింగ వివక్షతను రూపుమాపేందుకు జెండర్ ఫోరం ఏర్పాటు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ పుల్లయ్య యాదవ్ ఎంపీడీవో నూర్జహాన్ ఏపీఎం అంబమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీని తక్కువ చేసి చూడడం సమాజం కాదన్నారు. మానవ అక్రమ రవాణా నుండి ప్రభావితమైన మహిళలు పిల్లలను గుర్తించి వారికి భరోసా కల్పించడం ఏదైనా మహిళలపై వేధింపులకు గురైనప్పుడు దిశ యాప్ ఉపయోగించాలని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో లింగవీక్షతను బాల్య వివాహాలు మరియు గ్రహింసలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.మహిళలపై బాలికలపై జరిగే హింసలకు వేధింపులకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ పోరాటం సాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నేటి నుంచి ఈఅవగాహన కార్యక్రమం 4 వారాలపాటు ప్రతి గ్రామములో నిర్వహించాలని వారు తెలిపారు. అనంతరం ఏపీఎం అంబమ్మ మహిళలతో ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు ధన్సింగ్ నాయక్, గాంధీ, నాగేశ్వరరావు ,జయలక్ష్మి, దేపాల్, వివో ఏలు తిమ్మరాజు, జ్యోతి ఉర్మాత్ బి ,గోపాల్, అకౌంటెంట్ రమేష్, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం వైద్యాధికారిగా నవీన్

**విశాలాంధ్ర - రుద్రవరం :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా నవీన్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఉన్నత చదువుల కోసం తన పదవికి రాజీనామా చేయడంతో సంబంధిత ఉన్నత అధికారులు రుద్రవరం వైద్యాధికారిగా నవీన్ ను నియమించారు. దీంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గాను కృషి చేయడం జరుగు తుందన్నారు. రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలలో భాగంగా ప్రతి పరీక్ష పరికరాలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

NANDYAL MUNICIPALITY
e-procurement Tender Notice No.31/2023-24/E1
Dt. 11-20&32/2023-24 E1
Dt. -11-2023 and 31/2023-24/E1.Dt. -11-2023
గడప గడపకు మన ప్రభుత్వం నిధులు మరియు మునిసిపల్ సాధారణ నిధులతో రూ.476..15 లక్షలతో 24 పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు స్వీకరించబడును. వివరాలకు e procurement.gov.in నుండి పొందగలరు.
కమిషనరు,
నంద్యాల పురపాలక సంఘం

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 26, నవంబర్ 2023



## మౌలిక వసతులు కల్పించకపోతే ధర్నాలు చేస్తాం - సీపీఐ డిమాండ్

**విశాలాంధ్ర- వెల్దుర్తి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచేందుకు కోట్లాసుకోట్లు ఖర్చే చేస్తుందని, కాని కొందరి వైద్యుల నిర్లక్ష్యం, వారి స్వ లాభం కొరకే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలను పట్టి పీడిస్తున్నారని, ఆపద సమయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు సమయపాలన పాటించ డక పోవడం. దారుణమని సీపీఐ మండల కార్యదర్శి టి. కృష్ణ ఆరోపించారు. శనివారం వెల్దుర్తిలోని ప్రాథమిక వైద్య శాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రజలకు వైద్యుల కు అందుబాటులో ఉండాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం తహసీల్దార్ శివరాముడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి.కృష్ణ మాట్లాడుతూ వెల్దు ర్తి పీహెచ్‌సిని ప్రభుత్వం ఎంతో గొప్పగా 30 పడకల ఆసు పత్రిగా తీర్చిదిద్దిందని,అయితే ఇక్కడ విధులు నిర్వహించే వైద్యులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలకు సమయానికి అందాల్సిన వైద్య సేవలు అందకపోగా, కర్నూ లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో ప్రాణాలు కోల్పోవల్సి వస్తుందన్నారు. అదేవిధంగాఅదేవిధంగా ఆసు పత్రిలో మౌలిక వసతులు, తాగునీరు, వైద్యుల కొరత, స్టాఫ్ నర్స్ కొరత ఉండటంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పని చేస్తున్న అక్కడి వైద్యుడు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వై ద్యం కోసం వస్తే వారికి ఆసుపత్రికి ఎదురుగా ఉన్న మెడి కల్ షాపులో మందులు తీసుకోవాలని చెప్పడం దారుణ మ న్నారు. మెడికల్ ల్యాబ్లో రక్తపరీక్ష చేయించుకోవ దాని కి వస్తే రోగులను గంటల తరబడి వేచిఉండేలా, కాలయాపన చేస్తున్నారన్నారు. వైద్యులు సమయపాలన పాటించకుండా, వారికి ఇష్టం వచ్చినప్పుడు ఆసుపత్రికి రావడంతో ప్రజలకు వైద్యం అందక తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. వెల్దు ర్తి పీహెచ్‌సిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, రోగు లకు మౌలిక వసతులు కల్పించాలని, లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఐ మండల నాయకులు చిన్నమాదులు, అల్లు గుండు ఎల్లప్ప, చిలిపి కృష్ణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజినేయులు, బ్రహ్మం,ఎల్లస్వామి, నాయ కులు వంధు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాటసాని వర్సెస్ హఫీజ్ ఖాన్ వర్గీయుల మధ్య వాగ్వివాదం

వార్డుల్లో అభివృద్ధి జరిగింది... అభివృద్ధా ఎక్కడుంది .?

రూ.720 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం మేయర్

మున్సిపల్ ఖాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోండి-ఎమ్మెల్యే కాటసాని

ఇళ్లకు రెండేసి చొప్పున ఉన్న అసెస్మెంట్, కులాయి కలెక్షన్లు తొలగించాలి -ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

వరద నీరు సాఫీగా వెళ్ళడానికి ప్రణాళిక తయారు చేయాలి ఎమ్మెల్యే సుధాకర్

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ :** వార్డులో అభివృద్ధి జరిగిందని ఒకరిద్దరు కార్పొరేటర్లు మాట్లాడితే, అన్ని వార్డుల్లో సమా నంగా అభివృద్ధి జరిగినట్లు మేయర్ బివై రామయ్య అందరూ చప్పట్లు కొట్టండని చెప్పడం సరైనది కాదని అదే పార్టీ చెందిన ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ వర్గానికి చెందిన కార్పొరేటర్లు ధ్వజ మెత్తారు.వారితో టీడీపీ కార్పొరేటర్లు గొంతు కలపడంతో ఎమ్మెల్యేలు కాటసాని, హఫీజ్‌ఖాన్ వర్గీయుల మధ్య తీవ్ర వా గ్వాదం చోటుచేసుకుంది. దీంతో సుమారు 15 నిమిషాల పా టు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శనివారం ఎస్బిఐ కాలనీ లోని నూతన నగరపాలక సంస్థ సమావేశ భవనంలో మేయర్ బివై రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, జరదొడ్డి సుధాకర్, కమిషనర్ ఏ.భార్గవతేజ పాల్గొ న్నారు. నగరపాలక సంస్థలో ఎప్పుడు లేని విధంగా రూ 720 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మేయర్ బోయ ఎల్లా రామయ్య చెప్పారు. మున్సిపల్ సాధారణ నిధులు, 15 ఫైనాన్స్, గడపగడపకు మన ప్రభుత్వం ఫేస్- 1, ఫేస్ -2 కింద చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను మేయర్ వివరిం చారు. అమృత్ పథకం ఫేస్ -1 కింద రూ.82 కోట్లతో 25 కిలోమీటర్ల మేర వాటర్ సప్లైయ్ పైప్లైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. అమృత్ పథకం ఫేస్ 2 కింద రూ 48 కోట్లతో 12 ఎంఎల్‌డి, 10 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం ఆహ్లాదం నిమిత్తం రూ. 7 కోట్లతో థీమ్‌పార్కులు ఏర్పాటు చేశామన్నారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీస్థలాలు, పార్కులను గుర్తించడంలో టౌ న్‌ప్లానింగ్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికైనా అన్యాక్రాంత మైనటువంటి వాటిని గుర్తించి అలాంటి వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణకు గట్టిచర్యలు తీసు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. వీకర్ సెక్షన్ కాలనీ నుంచి వచ్చే వర్షపు నీరు సాఫీగా వెళ్లడానికి అవసరమైనంత మేర డ్రైన్స్ లేనందున ఆ నీరు కాలనీలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కాటసాని చెప్పారు.కర్నూలు సిటీలో గృహాలకు రెండేసి చొప్పున అసెస్మెంట్లు, కులాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈకారణంగా ఇంటి, కులాయి పన్నులు చెల్లించ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ చెప్పారు. అలా ఎన్ని ఉన్నావో గుర్తించి వాటిని తొలగించాలని ఎమ్మెల్యే కోరారు. కర్నూలు సిటీ సచివాలయాల్లో ప్లానింగ్ సెక్రెటరీలకు పని తక్కువగా ఉంటుందని, వారికి శానిటేషన్ సెక్రెటరీలకు తోడుగా అదనపు బాధ్యతలు ఇచ్చి వారి సేవ లను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.సుద్ద వాగుకు వచ్చే వరదతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈసమస్య శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు తీసు కోవాలని ఎమ్మెల్యే కోరారు.కర్నూలు సిటీలో ఖరారు అయిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. కల్లూరు అర్బన్ లో కాంట్రాక్ట ర్లు త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నారని, ఇక్కడ కూడా పనులు చేసే విధంగా కాంట్రాక్టర్లకు నచ్చచెప్పాలని కాటసానిని ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అభ్యర్థించారు. అంతకు ముందు 8వ వార్డులో కుక్కల సంతానోత్పత్తి పెరుగుతుంది తప్పా తగ్గుదల కనిపించడం లేదని తెలుగుదేశం పార్టీ కార్పొ రేటర్ పరమేష్ తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టు కొని కుక్కలకు కు.ని. ఆపరేషన్ల సంఖ్యను పెంచి వాటి సంతానోత్పత్తిని తగ్గించాలని కార్పొరేటర్ సూచించారు. రా బోయే ఐదునెలల్లో ఎన్నికలు వస్తున్నాయని చెత్త పన్ను తగ్గిస్తు న్నారని, నిజంగా వైసిపికి చిత్తశుద్ధి ఉంటే చెత్త పన్ను మొత్తం ఎత్తేయాలని కార్పొరేటర్ పరమేష్ డిమాండ్ చేశారు. కార్పొరే షన్‌కు అన్నిరకాల పనులు ప్రజలు చెల్లిస్తున్నారని, అయితే వా ర్డుల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అధికార పార్టీ కార్పొ రేటర్ ఫరాజ్‌ఖాన్ తెలిపారు. అధికార పార్టీ మరో కార్పొరేటర్ విక్రమ్ సింహారెడ్డి వార్డులో అభివృద్ధి పనులు పెద్దఎత్తున జరు గుతున్నాయని తెలిపారు. మధ్యలో బి.వై.రామయ్య జోక్యం చేసుకొని కార్పొరేటర్లు అందరూ చప్పట్ల ద్వారా హర్ష వ్యక్తం తెలపాలని చెప్పడంతో కాటసాని, హఫీజ్‌ఖాన్ వర్గీల మధ్య తీవ్రవాదం చోటుచేసుకుంది. హఫీజ్‌ఖాన్ వర్గీయులతో టీడీపీ కార్పొరేటర్లు గొంతు కలపడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. సమావేశం సజావుగా జరగడానికి కార్పొ రేటర్లు మీడియా పరిధినిధులు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేయడంతో సమస్య సద్దు మణిగింది. ఎజెండాలోని మొత్తం 64 అంశాలను చర్చకు తీసుకురాగా వాటన్నిటికి ఆమోదం తెలిపారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్, ఎస్‌ఈ, విద్యుత్‌శాఖ, ఇరిగేషన్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. వీ కర్‌సెక్షన్ కాలనీ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో కోడు మూరు నియోజకవర్గంలోని 3 వార్డులు నీటి ముంపునకు గురవుతున్నాయని ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. సమస్య పరి ష్కారానికి ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు- ఎమ్మెల్యే శ్రీదేవి

**విశాలాంధ్ర- క్రిష్ణగిరి:** మండల పరిధిలోని టీ గోకుల పాడు నుండి రామకృష్ణాపురం వరకు హంద్రీ మీద బ్రిడ్జి నిర్మాణంతో పాటు బీటీ రోడ్డు కొరకు7.95 లక్షలు మంజూ రైనట్లు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మం డల పరిధిలోని టి.గోకులపాడు గ్రామం నుండి హంద్రీ వాగు పైన వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే శ్రీదేవి, పంచాయతి రాజ్ ఎస్సీ సుబ్రహ్మణ్యం, డీఈ రమేష్ కుమార్‌రెడ్డి ,క్రిష్ణగిరి మం డల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఇప్పు డు నెరవేరుతుందని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతోనే హంద్రీ వాగు పై 100 అడుగుల పొడవుతో బ్రిడ్జి నిర్మాణంతో పాటు బీటీ రోడ్డు దాదాపు 5 కిలోమీటర్లు మేర త్వరలోనే పనులు ప్రారంభిం చాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎన్నికలు రాక ముందే బ్రిడ్జి, రోడ్డుపనులు పూర్తి చేసి ఎలక్షన్లకు వెళ్తా మ న్నారు. గోకులపాడు గ్రామస్తులు మండల కేంద్రమైన క్రిష్ణగిరికి వెళ్లాలంటే వెల్దుర్తికి మీదగా 10 కిలోమీటర్లు చు ట్టు తిరిగి వెళ్ళాల్సి వస్తుందన్నారు. రామకృష్ణాపురం మీద రోడ్డు నిర్మాణం జరిగితే ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న గ్రామస్తుల కళసాకారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే ముఖ్యమంత్రి మన జగన్మోహన్‌రెడ్డిని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో మల్లి కార్జున, ప్రభాకర్‌రెడ్డి, తిమ్మరాజు, సుభాష్, వైసీపీ కార్య కర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సందర్శించిన సభ్య కార్యదర్శి భబిత

**విశాలాంధ్ర -కర్నూలు లీగల్ :** ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు ఉమ్మడి కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం భబిత శనివారం సందర్శించారు. తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాసరావు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వివిఎన్ శ్రీనివాసరావులను కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్యానల్ న్యాయవాదులతో మాట్లాడారు. కేసుల సత్వర పరిష్కారానికి సహకరిస్తున్న కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ను అభినందించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎన్ శ్రీనివాసరావును పరిపాలన విభాగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాసరావు తో కలిసి సభ్య కార్యదర్శి భబిత కోర్టు ఆవరణంలో మొక్కలను నాటారు. అనంతరం జిల్లా సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు అత్యవసర పరిస్థి తులలో ఉపయోగించు కోవడానికి వీల్ చైర్స్ ను సభ్య కార్యదర్శి భబిత చేతుల మీదుగా జిల్లా జైల్ పర్యవేక్షణ అధికారికి అందజేశారు. తనిఖీ నేపథ్యంలో న్యాయ సేవ అధికార సంస్థ ఉమ్మడి జిల్లాల సిబ్బంది హాజరయ్యారు.

కార్యక్రమంలో న్యాయమూర్తులు భూపాల్ రెడ్డి మల్లేశ్వరి దివాకర్ జోష్న దేవి కళ్యాణి వందన, బాల నేరస్తుల వసతి గృహ పర్యవేక్షణ అధికారి హుస్సేన్ భాష ఆయా శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పకృతి వ్యవసాయం ఎక్కడ..!
## నామపు మాత్రమే పకృతి వ్యవసాయం

**విశాలాంధ్ర -గోనెగండ్ల:** గోనె గండ్ల మండలంలో పకృతి వ్యవసాయం ఎక్కడ ఉందని మండల రైతులు అంటున్నా రు. కానీ గోనెగండ్ల మండలం లో పకృతి వ్యవసాయం ఎక్కడ పండిస్తున్నారో, రైతులకు ఇంతవరకు తెలియదు.మండలంలో పకృతి వ్యవ సాయం గురించి ఎక్కడ రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయలేదు. గ్రామల్లో పకృతి వ్యవసాయం కింద పనిచేసే వివోలు ఎక్కడ ఉంటారో ఏ రైతు కి తెలియదు.కానీ నామపుమాత్రమే పకృతి వ్యవసాయం అని రైతులు తెలుపు తున్నారు.వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సృజన పాల్గొ నడంతో ఈ ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులు అమ్మకం బ్యానర్ వేసి, టేబుల్ మీద ఆకు కూరలు, పకృతి వ్యవసాయం సంబంధించి మందులు పెట్టి జిల్లా కలెక్టర్ చూపించడం జరిగింది.జిల్లా కలెక్టర్ గోనెగండ్లకు రావడంతో ఈ ప్రకృ తి వ్యవసాయం బయట పడింది. కలెక్టర్ రాకపోతే ఈ విషయం తెలియదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి తెలియజేయాలని గోనెగండ్ల రైతులు కోరుతున్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్ - నగదు స్వాధీనం

**విశాలాంధ్ర-హొళగుంద :** హొళ గుంద పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లా ర్తిలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి ఎస్‌ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీ సులు మెరుపుదాడి చేసి పేకాట రా యుళ్ళను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడు మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి నుండి రూ.65,510 నగదు తో పాటు మూడు ద్విచక్ర వాహనాలు సీజ్ చేశామని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈదాడిలో పోలీసులు గురుప్రసాద్, రాజ గోపాల్, అనిల్ కుమార్, జనార్ధన్ పాల్గొన్నారు.

## సామూహిక మరుగుదొడ్లు నిర్మించండి

**విశాలాంధ్ర- హొళగుంద :** మండలంలోని గజ్జహల్లిలో సామూహిక మరుగు దొడ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని మహిళలు ప్రజలు ఆరోపించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటే ఇంటి వద్ద స్థలం చాలడం లేదని మహిళలు వాపోయారు .మరుగుదొడ్లు నిర్మించాలంటూ ఎన్నోసార్లు అధికారు లకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామానికి గడప గడప కార్యక్రమానికి వచ్చిన కార్మికశాఖ మంత్రి గుమ్మ నూరు జయరాంకు వినతి ం సమర్పించామని అయితే ఇంతవరకు సామూ హిక మరుగుదొడ్లు నిర్మించలేదన్నారు. ఇప్పటికైనా సామూహిక మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌కు గ్రామ మహి ళలు ప్రజలు యువకులు, వినతిపత్రం సమర్పించారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి సిపిఐ డిమాండ్

**విశాలాంధ్ర- మంత్రాలయం:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని నాలుగు మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపో యారని నష్టపోయిన ప్ర తి రైతులకు కూడా నష్ట పరహారం అందజేయాల ని మంత్రాలయం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి విజయభాస్కర్ యాద వ్ తహసీల్దార్ దేవ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రైతులు పెట్టుబడిన పెట్టుబడులకు కూడా లేకుండా పూర్తిస్థాయిలో వర్షాలు లేకపోవడంతో పూర్తిస్థాయిలో రైతులు నష్టపోయార న్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు కూడా నష్టపరిహారం వచ్చే విధంగా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఎదుర్కొంటున్నటువంటి నీటి సమస్య ను పరిష్కరించి శుద్ధి చేసినటువంటి నీటిని ఆయా గ్రామాలలో పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.చెరువులను నింపే చెరువుల ద్వారా ప్రజ లకు శుద్ధి చేసిన నీటిని, సాగునీరు తాగు నీటిని అందజేయాలన్నారు. అలాగే నష్టపోయిన ప్రతి రైతులకు కూడా నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని పాస్బుక్ కలిగిన ప్రతి రైతుకు కూడా రెండు లక్షల వరకు రుణాలు రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గబ్రేలు గుండప్ప రామన్న ఎం హనుమంతు ఆంజనేయ రైతులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలసల నివారణకు తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ :** జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయని, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.మద్దిలేటిశెట్టి, చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.కారన్న, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసరావులు డిమాండ్ చేశారు. శని వారం మండల పరిధిలోని నల్లచెలిమల సీపీఐ శాఖ సమా వేశం శాఖ కార్యదర్శి బజారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించారు,కానీ సహాయక చర్యలు ఏమాత్రం చేపట్టలేదని అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్, రబీలో ఏ మాత్రం వర్షాలులేవు. విత్తనాలు వేసినా పంటలన్నీ ఎండిపోయాయి. ఏ ఒక్క పంట కూడా చేతికి రాలేదు. పెట్టిన పెట్టుబడులన్నీ నాశనం అయ్యాయి.రైతులు అప్పులు చేసి సాగు చేశారు. బ్యాంకు రుణాలు, ప్రైవేట్ రుణాలు తడిసి మోపెడయ్యాయి. రైతులు భరించలేని బాధల్లో ఉన్నారు. ఇంత జరుగుతున్నా అధికార పార్టీ వారు రైతుల గురించి పట్టించుకోవడంలేదు. సీపీఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూ లు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అన్ని మండ లాల్లో తక్షణమే కరువు సహాయ క చర్యలు చేప ట్టాలని డిమాం డ్ చేస్తూ, దశల వారీగా ఉద్య మం నిర్వహిం చా మన్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ద గ్గర వేల సంఖ్య లో రైతులను సమీకరించి ధర్నా నిర్వహించామని గుర్తుచేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు విజ్ఞాపన పత్రాలు అందజేశామన్నారు. చివరికి ప్రభుత్వం దిగివచ్చి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించింది, కానీ కరువు జిల్లాగా ప్రకటించి నంత మాత్రాన సరిపోదన్నారు. తక్షణమే పంట నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలన్నారు.ఒక ఎకరాకు 30,000 వేల రూపాయల నుండి లిలక్ష రూపాయలలి దాకా నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్ కు 90% సబ్సిడీపై అన్ని రకాల విత్తనాలు రైతులకు ఇవ్వాలన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలన్నీ వడ్డీతో సహా మాఫీ చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తెలంగాణ ప్రాం తానికి కూలీపని కోసం వలస పోతున్నారన్నారు. వలసలను నివారించి, జాతియ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయా లన్నారు. ఇన్సూరెన్స్ డబ్బులు, వాతావరణ బీమా డబ్బులు వెంటనే ఇవ్వాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పశువులకు మేత లేదు. తక్షణమే పశు వులకు మేత సరఫరా చేయాలన్నారు. పంట నష్ట పరిహారం డబ్బులు తక్షణమే ఇవ్వకుంటే రైతులు ఆందోళన చెందుతారని తెలిపారు.ప్రతి ఏటా కరువు జిల్లాగా ప్రకటించి పత్రికల్లో ప్రకటనలు ఇస్తారు, కానీ సహాయ చర్యలు చేపట్ట లేదు. ఈ సంవత్సరం ఆ విధంగా చేయకుండా కరువు జిల్లాగా ప్రకటించి నందున తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కరువు నివారణ కోసం అదనపు నిధులు తెప్పించి కరువు బారిన పడిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్ట నిచో మరొక సారి రైతులను సమీకరించి ఆందోళన చేపడ తామని తెలియజేస్తున్నామని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో 440 మండలాల్లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కేవలం 103 మండలాలనే కరువు మండలాలుగా ప్రక టించి చేతులు దులుపుకొని,ఒక నయా పైసా డబ్బులు కూడా రైతులకు ఇవ్వకుండా ఉండటం అనేది చాలా దుర్మా ర్గమైన చర్య. కరువు మండలాలుగా ప్రకటించినంత మాత్రాన కరువు పోదన్నారు. రైతులను వెంటనే ఆదుకుంటేనే కరువు పోతుంది. కాబట్టి ఇదేవిధమైన పరిస్థితి కొనసాగితే కర్నూలు జిల్లాలో ఆకలి చావులు సంభవించే పరిస్థితి ఉంది. ఇప్పటికే పనులు లేక వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి రాక రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మధ్యకాలంలో ఎప్పుడు కూడా ఇంత తీవ్రమైన కరువు రాలేదు.కావున కరువు యొక్క తీవ్రతను, రైతుల కష్టాలను గుర్తించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ సహాయ కార్యదర్శి భుపేష్,ఉచీరప్ప, నరసింహులు దుబ్బ నరసింహులు పెద్ద రంగన్న వెంకటేష్ లక్ష్మణస్వామి గంగన్న చంటి చిన్న ఈశ్వరయ్య నరేష్ నాగేష్ నాగరాజు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా కొడుతున్న వార్డెన్ ప్రమీల రాణిని సస్పెండ్ చేయాలి

**విశాలాంధ్ర - కర్నూలు లీగల్ :** ఓర్వకల్లు మండల కేం ద్రంలోని బాలికల సాంఘీక సంక్షేమ వసతి గృహ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రమీలరాణిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమా ర్ డిమాండ్ చేశారు. శనివారం ఓర్వకల్లులో ఏఐఎస్ఎఫ్ నా యకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఓర్వకల్లోని సాంఘిక బాలికల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందుబాటులో లేకుండా, వసతిగృహ విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా, వాటి ని గాలికొదిలేసి, వార్డెన్ ప్రమీలరాణి సమావేశాల పేరుతో విధులకు హాజరు కాకుండా, తమ వ్యక్తిగత కార్యకలాపాలకు మొగ్గు చూపుతున్నారన్నారు. వసతి గృహంలో సంబంధం లేని వ్యక్తులను వంట మనుషులుగా నియమించుకోవడం జరిగిందన్నారు. వసతి గృహానికి ఎవరైనా వస్తే, అందు బాటులో లేకపోగా, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.. వార్డెన్ ప్రమీల రాణి పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు జిల్లా సాంఘీక సంక్షేమ అధికారులకు విన్న వించిన, చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న అంతర్యం ఏ మిటని ప్రశ్నించారు. ఏఎస్‌డబ్ల్యూఓ మద్దిలేటి కి సమస్యలన్నీ కూడా వివరించినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, సమావేశాల పేర్లతో విధులను గాలికి వదిలేసిన వార్డెన్ ప్రమీలరాణిని సస్పెండ్ చేసి, వార్డెన్‌కు వత్తాసు పలుకుతున్న ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి పై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో న్యాయ పోరా టానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు వలి, నవదీప్,సురేంద్ర,కళ్యాణ్, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** అంగన్ వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్క రించాలంటూ డిసెంబర్ 8న చేపట్టిన సమ్మె ను విజయవంతం చేయాలని,ప్రజా సంఘా లు, కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శని వారం ఎస్టీయూ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా అంగన్వాడి వర్కర్స్ అం డ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, సిఐటియు జిల్లా ప్ర ధాన కార్యదర్శి అంజిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునియప్ప హాజరై ప్రసంగిం చారు. ఈసందర్భంగా లలితమ్మ మాట్లాడు తూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరిం చడంలో విఫలం చెందిందని విమర్శించా రు. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలం గాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు జీతం ఎక్కువ ఇస్తానని హామీ ఇచ్చి దాన్ని తుంగలోతొక్కారని విమర్శించారు. అంగ న్వాడి వర్గాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిం చాలని, ఫేస్‌యాప్ రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్లకు ఆయనకు గ్రాడ్యుటీ ఇవ్వాలని ఎన్నిసార్లు ఆందోళన చేసిన ఈరాష్ట్ర ప్రభుత్వం నిర్ల క్ష్యం చేస్తుందన్నారు. డిసెంబర్ 8న జరుగు సమ్మెను విజయవంతం చేయాలని, అందు కు ప్రజాసంఘాలు కార్మిక సంఘాలు మాకు మద్దతు ఇవ్వాలని వారు తెలిపారు. సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ అంగన్వాడీలతో అన్ని ప్రభుత్వ పథకాల పనిచేయుచుకుంటున్నటువంటి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తక్ష ణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అ య్యేందుకు రాష్ట్రప్రభుత్వం వైయస్ జగన్మో హన్‌రెడ్డి సీరియస్‌గా తీసుకోవాలని లేక పోతే సమ్మెతో ప్రజలకు బాలింతలకు జరిగే టువంటి ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు ప్ర భుత్వాన్ని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అంగన్వాడీలకు మద్దతుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న ,శరత్ ,వైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఐఎఫ్టియు నాయకు లు అరుణ్, వెంకటస్వామి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఉప కార్య దర్శి రామాంజనేయులు హాజరై మద్దతు పలి కారు. ఈసమావేశంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రుక్మిణి, చాందిని, సునంద,చౌడేశ్వరి, భాగ్యమ్మ, లక్ష్మీదేవి తది తరులు పాల్గొన్నారు.

### కార్మిక, రైతు మహాధర్నా
## జయప్రదం చేయండి

**విశాలాంధ్ర -కర్నూలు :** దేశవ్యాప్తంగా కార్మి క, ఉద్యోగ, రైతుసంఘాల పిలుపు మేరకు నవంబర్ 27,28 రోజుల పాటు విజయ వాడలో కార్మిక రైతు ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా నాయ కులు డి శ్రీనివాసరావు కోరారు. శనివారం కల్లూరు మండలంలోని చిన్నటేకూరు, పెద్ద టేకూరు, బస్తిపాడు, బోల్లావరం తదితర గ్రా మాల్లో రైతులను కలిసి కరపత్రాలు విడుదల చేశారు.ఈనెల 27,28న విజయవాడలోని జింకానా గ్రౌండ్‌లో జరిగే మహా ధర్నాను జ యప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో చిన్నటేకూరు పుల్లన్న ,పెద్దటేకూరు రామాంజ నేయులు, రైతులు వ్యవసాయ కూలీలు తది తరులు పాల్గొన్నారు.

## రిడ్జిలో మొక్కలు నాటి...

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ :** కల్లూరు మం డలం లక్ష్మీపురం సమీపం లోని రిడ్జ్ పాఠ శాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ అమర్ నా థ్‌రెడ్డి, మానవత డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మనో హర్ రెడ్డి, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాలుష్య రహితంగా ఉంచడంలో చెట్లు ప్ర ధానపాత్ర వహిస్తాయని చెప్పారు. ప్రతి ఒ క్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని రక్షిం చు కోవాలని కోరారు. జి.పుల్లయ్య మాట్లా డుతూ 'వృక్షో రక్షతి రక్షితః ' అన్న విధంగా చెట్లను మనం కాపాడితే, తిరిగి అవి మనల్ని కాపాడుతాయని, సకల ప్రాణ కోటికి ప్రాణ వాయువును అందించేది చెట్లని, వాటిని కా పాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంద ని విద్యార్థులకు తెలియ జేశారు.తదనంతరం పాఠశాల ఆవరణంలో ముఖ్య అతిధులు మొ క్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని విద్యా ర్థులు మొక్కలు నాటించారు.కార్యక్రమంలో పాఠశాల సీఈవో జి.గోపీనాథ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వృద్ధులకు స్వెటర్లు పంపిణీ

**విశాలాంధ్ర-పత్తికొండ:** స్థానిక హొసూర్ రోడ్డులోని శారదావృద్ధాశ్రమంలో మైత్రి ఛారి టబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు స్వెటర్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మోహన్ మాట్లాడుతూ ప్ర స్తుతం చలికాలం ప్రారంభం కావడంతో చలి నుండి విముక్తి కలిగించేందుకు తమ వంతు బాధ్యతగా వృద్ధులకు స్వెటర్లు పంపిణీ చే యడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆశ్ర మం నిర్వాహకులు పూనా మల్లికార్జున, దండి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 26, నవంబర్ 2023



## 30న సిఎం జిల్లా పర్యటనఏర్పాట్లపై అధికారుల సమీక్ష

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 30వ తేదీ అవుకు టన్నెల్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సియం పర్యటన ఏర్పాట్లపై ఎస్పి కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవుకు పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులు పక్కాగా పూర్తి చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు 600 మీటర్ల రోడ్డును గుంతల మయం లేకుండా చదును చేసి చక్కగా తీర్చిదిద్దాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి -ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - కౌతాళం : ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆటో ప్రమాదంలో పలువురు విద్యార్థులు గాయపడి ప్రాణాపాయం లేకుండా బయటపడిన విషయం అందరికీ తెలిసిందే ఈ కారణంగా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి మండలంలోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి ముఖ్యంగా ఆటోలలో కెపాసిటీకి మించి విద్యార్థులను ఎక్కించుకోరాదని, ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటో ఫిట్నెస్ సర్టిఫికెట్ , ఇన్సూరెన్స్ తప్పనిసరి కలిగి ఉండాలని సూచించారు లేనియెడల అలాంటి ఆటోలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డ్రైవర్లకు హెచ్చరించారు. విద్యార్థినీ విద్యార్థులను తీసుకెళ్లే సమయంలో అతివేగంగా వెళ్లరాదని ,, ఇంటిదగ్గర 10 -15 నిమిషాలు ముందుగానే బయలుదేరి నిదానంగా పాఠశాలకు చేరే విధంగా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

### పాదయాత్ర చేపట్టిన చింతలచెరువు వాసులు

విశాలాంధ్ర-చాగలమర్రి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతోనే మళ్లీ ముఖ్యమంత్రి జగనే కావాలని రాష్ట్ర రాజధాని మంగళగిరికి చెందిన బసవరాజు ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేపట్టారు. శనివారం చాగలమర్రికి చేరుకున్న బసవరాజుకు మద్దతుగా మండలంలోని చింతలచెరువుకి చెందిన వేణుగోపాల్ యాదవ్, సుమన్, విశ్వనాథరెడ్డి, చంద్రమౌళిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సాయిసుమంత్ యాదవ్, రవి, పాలగిరి అశోక్ రెడ్డి, చిన్ని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి కి చెందిన బసవరాజు మాట్లాడుతూ ఈనెల ఇడుపులపాయలలో పాదయాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈయన చాగల మర్రి మండలం చేరుకోగానే చింతలచెరువు గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈసందర్భంగా బసవరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ప్రభుత్వ పాలన ,సంక్షేమ పథకాలు, నవ రత్నాలు, అమ్మ ఒడి, విద్యా దీవెన, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ జగన్‌డ్డి నడిచిన అడుగుజాడల్లోనే తాను నడుస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు 175 స్థానాలు సాధించే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు. ఆయన పాదయాత్రకు ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికినందుకు చింతలచెరువు వైఎస్ఆర్సిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### తెలుగు అధ్యాపకురాలుకు జాతీయ అవార్డు

విశాలాంధ్ర- నందికొట్కూరు : నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపణలుగా పనిచేస్తున్న నందికొట్కూరు వాసి డా.మల్లెపోగు వెంకట లక్ష్మమ్మకు విమల సాహితీ జాతీయ పురస్కారం దక్కింది. ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'విమలసానితి జాతీయ పురస్కారంను ఆమె అందుకున్నారు. ఈ పురస్కారం 'విమల సాహితీ' పత్రికా సంపాదకులు అమ్మగారి జ్ఞాపకార్థంగా పత్రికను స్థాపించి, దానిని నలుగురు మహిళలచేత నడిపిస్తున్నారు. డా.మల్లి పోగు వెంకట లక్ష్మమ్మ గౌరవ సలహారదారు రాలు పని చేస్తున్నారు. పత్రికలో వారం వార వచ్చే "గుర్తు చేసుకుందాం" శీర్షికలు తప్పనిసరిగా ఒకవ్యాసం వస్తుంది. ఆ వ్యాసం వీరే రాస్తున్నందున . మరియు నవల పత్రిక సమీక్ష వ్యాసాలు కూడ రాసి పత్రికను ముందకు నడిపించేందుకు కృషిచేస్తున్న వారికి ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగింది.అవార్డు ను పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇశాన్, ప్రముఖ వాగ్గేయకారులు, గోరేటి వెంకన్న, ప్రముఖ కవి కోటేశ్వరరావు. పత్రికా వ్యవస్థాపకులు డా.విద్యాధర్ చేతులమీరుగా అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. శశికళ , అకాడమిక్ కో- ఆర్డినేటర్ డి.వెంకటేశ్వర్లు , అధ్యాపకులు, విద్యార్థులు అవార్డు గ్రహీత కు అభినందనలు తెలియజేశారు.

### అక్రమ ఎర్రమట్టి ఇసుక రవాణాపై చర్యలు శూన్యం

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఇంటి నిర్మాణాలు చేపట్టే పేద వాడికి అందని ఇసుక ఎర్రమట్టి అధికార పార్టీ నాయకులకు మాత్రం యదేచ్ఛగా దొరకుతుందని వారు చేసే అక్రమ రవాణా నిలిపివేయడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంఛార్జి గానిగ బాషా తెలిపారు, గొనెగండ్ల మండల కేంద్రంలో జగనన్న ఇంటి నిర్మాణాలు మరియు సొంత ఇంటి నిర్మాణాలు చేసుకొనే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఇసుక, ఎర్రమట్టి, ప్రభుత్వ నిబంధనలతో అధిక ధరలకు అరకొరగా అందడంతో సామాన్య పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు చేయలంటేనే భయపడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో తవ్వకాలు చేసే ప్రదేశాల్లోనే ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

### పంటనష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని మిట్టకందల గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు మినుము పంట పై మిట్ట కందల గ్రామానికి చెందిన విద్య పోగు వెంకటేశ్వర్లు అనే రైతు పంట నష్టపోవడం గురించి అర్జీ ఇవ్వడం జరిగింది. అందుకుగాను శాస్త్రవేత్తలు మినుము పంటను పరిశీలించి రైతు పొలం పెట్టుబడి వివరాలు, పురుగు మందుల వాడకం, నీరు పెట్టు విధానం గురించి తెలుసుకొని చర్చించడం జరిగింది.పూర్తి నివేదిక మరియు పంటపై ఉన్న విష ప్రభావం గురించి మూడు లేదా నాలుగు రోజుల్లో తెలుపుతామని రైతుకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన శాస్త్రవేత్త అయిన డాక్టర్ వి. జయలక్ష్మి , శాస్త్రవేత్త అయిన కె.సతీష్‌బాబు, మండల వ్యవసాయ అధికారి ఎంపీ పనిశ్వర్‌రెడ్డి, గ్రామసహాయకులు, రైతులు పాల్గొన్నారు.

### రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతో గ్యారెంటీ

విశాలాంధ్ర -బనగానపల్లె : మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో 108వ బూత్ 16వ వార్డు అవుకు మెట్ట ప్రాంతాల్లో పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల గురించి ఖాసింబాబు విస్తృతంగా ఇంటింటికి తిరిగి టీడీపీ పథకాల గురించి వివరించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు మౌలాలి పాల్గొన్నారు.

### మాజీ ఎంపీపీ సతీమణి మృతి

విశాలాంధ్ర -బనగానపల్లె: మండలం పరిధిలోని పలుకూరులో అనారోగ్యంతో టీడీపీ మాజీ ఎంపీపీ అశ్వథ్థామచారి సతీమని లక్ష్మీదేవమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీసీ ఇందిరమ్మ లక్ష్మీదేవి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించింది. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న వరి కోతలు

విశాలాంధ్ర- హొళగుంద : మండలంలోనీ ఎల్ ఎల్ సి దిగువ కాలువ, బోరు బావులు, చెరువులు, పెద్ద పెద్ద ఫారం పండు నీటి ద్వారా సాగుచేసిన వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి .ఐదు రోజులపాటు వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో వరి కోతల మిషన్లకు భలే గిరాకీ పెరిగింది. తుంగభద్ర డ్యామ్ లో నీటి నిల్వ అంతంత మాత్రాన ఉండడంతో కేవలం ఖరీఫ్ సీజన్‌కు మాత్రమే సాగునీటికి అధికారులు నీటి సరఫరా చేశారు .రెండో పంటకు సాగునీటి సరఫరా లేకపోవడంతో వరి గింజలు ,వరిగడ్డి ,బియ్యం ధరలకు మంచి డిమాండ్ పెరిగింది .వరి కోతలు టైర్ మిషన్ ద్వారా కొయ్యాలంటే గంటకు 2200 చెల్లించాల్సిందేనని రైతులు పేర్కొన్నారు. చైన్ మిషన్ ద్వారా వరి కోతలు చేయాలంటే 2800 రూపాయలు మిషన్ యజమానులు వసూలు చేస్తున్నారని రైతులు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కరువు తాలూకా ప్రకటించడంతో అక్కడి రెవెన్యూ అధికారులు ఆంధ్ర రాష్ట్రానికి వరిగడ్డిని తరలించరాదంటూ నిషేధం విధించడంతో వరిగడ్డి ధరలకు రెక్కలు వచ్చాయని రైతులు ఆరోపించారు. ఎకరా వరిగడ్డి రెండు వేల నుండి మొదలై నాలుగు వేల వరకు అమ్ముడు అవుతున్నాయని పశువుల యజమానులు తెలిపారు. వరిగడ్డిని కొనుగోలు చేయడమే కాక కూలి మనుషులకు కూలి చెల్లించాల్సి ఉంటుందని వరిగడ్డి తరలించడానికి ట్రాక్టర్ వాహనాల బాడుగ తామే కట్టాల్సి వస్తుందని దీనివల్ల ఆర్థిక భారం పెరుగుతుందని పశువుల యజమానులు వాపోయారు. కౌతాళం ,చిప్పగిరి ,మద్దికేర, తుగ్గలి, ఆస్పరి తదితర మండలాల నుండి రైతులు పశువుల యజమానులు వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారు . ఈ ఏడు వరి పంట ఆశాజనకంగా ఉండడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు .మేలు రకమైన సోన మసూరి రకం వరి గింజలు క్వింటాల్ రూ 2800, ఆర్ఎన్ఆర్ రకం వరి గింజలు రూ 2700 వ్యాపారస్తులు రైతుల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సోనా మసూరి రకం బియ్యం క్వింటాల్ రూ 4600 అమ్ముడు అవుతున్నాయి. బియ్యం ధరలు ఆకాశానంటడంతో సామాన్య ప్రజలు కొనలేమంటూ చేతులెత్తేస్తున్నారు .వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ బిజీగా ఉన్నారు .డ్యాంలో నీరు నిల్వ ఉండి ఉంటే రెండు పంటను పండించుకొని ఉపాధి పొందే వారం అని రైతన్నలు పేర్కొన్నారు.

## సామాజిక సంఘ సంస్కర్తలు విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర- వెలుగోడు : భారతదేశ ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు, బహుజనుల ఆరాధ్య దైవాలు అయిన జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే మరియు మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్‌ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విగ్రహాల దాత, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, ఫాతిమా షేక్ పుస్తక రచయిత నసీర్ అహమ్మద్, ఇంటలెక్చువల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఖధీరుల్లా, ఇనయతుల్లా రచయిత అజీజ్, మైనార్టీ నాయకులు రజాక్, అన్వర్ హుస్సేన్ మరియు వెలుగోడు సర్పంచ్ జైపాల్, ఎంపీపీ రమేష్ ,జెడ్.పి.టి.సి. అమీరున్ బీ విద్యాకమిటీ చైర్మన్ అచ్చయ్య , ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి యాదవ్, జాతీయ బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి రఘురాముడుయాదవ్, గోపాల్,డా.నాగశేషులు, రామకృష్ణ, వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు కలసి మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే, ఫాతిమాషేక్ విగ్రహాలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా నక్కలమిట్ట శ్రీనివాసులు, నాసిర్ అహమ్మద్‌లు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రి బాయిపూలే జ్యోతిబాపూలే ఫాతిమా షేక్ ల అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. చదువుల తల్లి సావిత్రి బాయిపూలే జయంతి రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆధునిక భారతదేశంలోనే మొట్ట మొదటి సామాజిక ఉద్యమకారులు మహాత్మా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ అని, మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు తనభార్యను ఉపాధ్యాయురాలు గా తీర్చిన ఘనత జ్యోతిభాపూలే గారిదేనని వారు కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిభాపూలేని గురువులుగా ప్రకటించుకొని విద్యకు సంబంధించిన హక్కులు, రిజర్వేషన్లు,మహిళల హక్కులు అన్నీ కూడా రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదే విధంగా సావిత్రిబాయి పూలే జయంతి రోజున జనవరి 3న ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆస్ఫూర్తితో బహుజనులందరూ ముందుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఫాతిమ షేక్ పుస్తకావిష్కరణను నక్కలమిట్ట ఆత్మకథ పుస్తకాలను ఆవిష్కరించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ ను స్మరించుకుని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విగ్రహదాత నక్కలమిట్ట శ్రీనివాసులును పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు సన్మానించారు. కార్యక్రములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో పల్లెకు పోదాం

విశాలాంధ్ర - పాములపాడు : మండలం రుద్రవరంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో మరియు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి మండల అధ్యక్షుడు జి.రామలింగేశ్వరరెడ్డి శనివారం నిర్వహించారు. ముందుగా వైసీపీ జెండాను ఎగరవేసి సర్పంచ్ రామస్వామి, కార్యకర్తలతో గ్రామంలోని ఇంటింటికి సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవారిని ఆర్థిక అభివృద్ధి పరచేందుకే సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్, మిట్టకందాల సర్పంచ్ చింతల నారాయణ, మద్దూరు సర్పంచ్ బర్త జబ్బార్ మియ్యా, శివశంకర్ గౌడు లక్ష్మన్,గౌడు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ ఫోటో ఎందుకు లేదు

విశాలాంధ్ర -గోనెగండ్ల: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.అయితే ఈ యాత్రలో రైతులకు అందజేస్తే గొర్రె మేక ఆరోగ్య సంరక్షణ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఎందుకు లేదని అధికారులతో బీజేపీ మండల కన్వీనర్ సుధ నాయుడు,వ్వాగిదానికి దిగారు.దింతో కొంతసేపు సభలో గందరగోళం ఏర్పడింది.బీజేపీ నాయకుడు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు.అధికారులు నీళ్లు నమలాల్సిన పరిస్థితి ఏర్పడింది.కార్డు పై సీఎం జగన్ ఫోటో పెట్టి ప్రధాని మోదీ ఫోటో ఎందుకు లేదని సుధా నాయుడు ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం మే రాష్ట్రం కు పలు పథకాలు అమలు చేసేందుకు నిధులు విడుదల చేస్తుంది.అలాంటప్పుడు ప్రధాని ఫోటో ఎందుకు ముద్రించలేదని అడిగారు.ఇందుకు అధికారులు సర్దిచెప్పి సభను సాగేవిధంగా చూశారు.

## ఓటర్ల జాబితా సవరణ, రీ సర్వే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఓటర్ల జాబితా సవరణ, రీ-సర్వే అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా జి. సృజన రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం ఆర్డీవోలు, ఈ ఆర్ వోలు, ఏ ఈ ఆర్వో లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఓటర్ల జాబితా సవరణ, రీ సర్వే, హౌసింగ్, వికసిత భారత్ అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా సవరణ అంశంపై మాట్లాడుతూ సవరణకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 30, 45 రోజులకుపైగా ఉన్న దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి సోమవారం నాటికి పరిష్కారాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి దరఖాస్తును సక్రమంగా పరిష్కరించాలని, ఫార్మ్‌తో పాటు విచారణ నివేదిక, నిర్ణయానికి సంబంధించిన డాక్యుమెంట్ ప్రూఫ్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నుండి పరిష్కారమైన దరఖాస్తులను రాండమ్ గా చెక్ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.. 18,19 ఏళ్ల వయసు ఉన్న ఓటర్లు మిస్ కాకుండా నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. వార్డ్ అడ్మిన్ సెక్రెటరీల సహాయంతో ఆయా సచివాలయాల పరిధిలో 18,19 ఏళ్ల వయసున్న యువ ఓటర్లను గుర్తించి ఓటర్ లిస్ట్ లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ ను కలెక్టర్ ఆదేశించారు.మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇదే విధంగా శ్రద్ధ పెట్టాలని సూచించారు.. అనామలీస్, జంక్ క్యారెక్టర్స్ కూడా సోమవారం నాటికి పూర్తి కావాలన్నారు. ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కి సంబంధించి జనరేషన్‌తో పాటు ఈ రోజు సాయంత్రానికి వంద శాతం డిస్పాచ్ చేసి, పెండింగ్లో ఏమి లేవని సర్టిఫై చేసి ఇవ్వాలని ఈఆర్‌ఓలను కలెక్టర్ ఆదేశించారు..ప్రతికూల వార్తలకు సంబంధించి సవివరమైన నివేదికను వెంటనే పంపించాలని ఎన్నికల సూపరింటెండెంట్ మురళి ని కలెక్టర్ ఆదేశించారు..ఈ అంశాలపై పురోగతిని కలెక్టర్ ఈ ఆర్ ఓ లను అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే కి సంబంధించి హాలహర్వి, హొళగుంద ఆలూరు తదితర మండలాల్లో తహశీల్దార్ లాగిన్ లలో ఎక్కువ రోజులు పెండింగ్ లో ఉంటున్నాయని,19 గ్రామాలకు సంబంధించి 20 రోజులకు పైగా తహసీల్దార్ లాగిన్‌లలో పెండింగ్లో ఉన్న వాటిని సోమవారం నాటికి పూర్తి చేయక పోతే ఆయా మండలాల్లో తహశీల్దార్ నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జేసీని ఆదేశించారు.. ముఖ్యంగా కర్నూల్, ఆదోని డివిజన్లలో తహశీల్దార్ లాగిన్‌లలో పెండింగ్ ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి 30 రోజులకు పైగా తహసిల్దార్ లాగిన్ లలో ఉంచి జాప్యం చేస్తున్నారని తెలిపారు..అలాగే తన లాగిన్ కి వచ్చిన వాటిని ఫస్ట్ లెవెల్ లో కరెక్షన్స్ గుర్తించి వాటిని వెరిఫై చేయాలని పంపిన వాటిలో కూడా జాప్యం జరుగుతోందని జేసీ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.టెలి కాన్ఫరెన్స్లో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి,ఈ ఆర్వో లు మల్లిఖార్జున, రమ తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత కిసాన్ సభ సమావేశాలను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర -గోనెగండ్ల: గోనెగండ్ల మండల పరిధిలోని చిన్న మరివీడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, కాటికాపరి గుంతలు తీసే బ్యాగరుల సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణ లు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో రైతే వెన్నెముక అని చెప్పుకొని తిరిగే పార్టీలు రైతును చులకనగా చూస్తూ రైతు హక్కులను కాలరాస్తున్నారని అన్నారు.. డిసెంబర్ 15,16,17 తేదీలలో కర్నూలు నందు జరిగే అఖిలభారత కిసాన్ సభ జాతీయ సమావేశాలను నిర్వహిస్తున్నామని, 15న రైతు మహా ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందన్నారు. రైతులకు అండగా జిల్లాలోని రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో మండల నాయకులు వీరేష్, పరమేష్, వెంకటేష్, గోవిందు, శాంతన్న లతోపాటు మరో 80 మంది రైతులు పాల్గొన్నారు.

### వైసీపీ అవినీతి పాలనపై ధ్వజం

విశాలాంధ్ర - మద్దికెర : మద్దికెర నుండి బురుజుల వెళ్లవలసినటువంటి మెయిన్ రహదారి సమస్యను ఎమ్మెల్యే శ్రీదేవి దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన పట్టించుకోకుండా బాధ్యతారహితంగా పాలన చేస్తుందని మద్దికెర జనసేన పార్టీ మండల నాయకులు గద్దల రాజు పేర్కొన్నారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు పత్తికొండ,జనసేన పార్టీ ఇంచార్జ్ సిజి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిరసనా కార్యక్రమాలు చేపట్టనా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జనసేన పార్టీ రోడ్ల నిరసనలు చేస్తే రూ.48 లక్షల రూపాయలను రోడ్ల మరమ్మత్తులపై నిధులు వచ్చాయని చెప్పి తూతూమంత్రంగా ఈ వైసీపీ కేవలం రోడ్డు ప్యాచ్ వర్క్‌లకు ఖర్చుచేసిందన్నారు. కనీసం ఆరు నెలలు కూడా కాకుండానే రోడ్లు మరల గుంతలుగా మారడం దారుణమన్నారు. 2019 ఎలక్షన్లో పత్తికొండ నియోజకవర్గం పోటీ చేసినటువంటి ఎమ్మెల్యే శ్రీదేవి అత్యధిక మెజారిటీతో మేము గెలిచామని గొప్పలు చెప్పుకోవడం తప్ప పత్తికొండ నియోజకవర్గం లో మద్దికేర మండలానికి కనీసం రహదారులు కూడా వేయించలేని దుస్థితిలో ఉందని తెలుసుకోలేకపోతుందన్నారు.ప్రభుత్వం సంక్షేమమే కాదు అభివృద్ధి ముఖ్యమన్న విషయం తెలుసుకోవాలని ఆయన సూచించారు 2024 ఎలక్షన్లో వైసీపీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

### సంక్షేమాభివృద్ధి వైసిపి తోనే సాధ్యం

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల: ప్రజల సంక్షేమం అభివృద్ధి కి వైకాపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవరాజు పల్లి, ఎస్ చెన్నంపల్లి, మదనంతపురం, చింతలాయపల్లి ఎస్సీ కాలనీలో మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డిలతో కలిసి ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నూతన సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధి చేశామని ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామని తెలిపారు. సంక్షేమ పథకాలు అందాలన్నా అభివృద్ధి కొనసాగాలన్న మళ్లీ వైసీపీని గెలిపించాలని ఆయన కోరారు.

### క్రీడలతోనే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - పగిడ్యాల : పట్టణ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చదువుతోపాటు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచు పెరుమాళ్ళ శేషన్న అన్నారు. శనివారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందికొట్కూరు కు చెందిన హైమావతి స్పోర్ట్స్ వేర్ అధినేత శ్రీనివాసులు, శరత్ చంద్రల ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన 14 మంది క్రీడాకారులకు రూ: 6వేల విలువ చేసే క్రీడా దుస్తులు సర్పంచ్ శేషన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ఏ రషీద్ మియా, కోచ్ శివ ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. క్రీడాశ్రీ టి.పితాంబరెడ్డి వాలీబాల్ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన హైమావతి స్పోర్ట్స్ వేర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ముందస్తు రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర- నందికొట్కూరు : రాష్ట్ర విద్యా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నందికొట్కూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట నందు ఆదివారం జరుగబోయే రాజ్యాంగ దినోత్సవంను ముందస్తుగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పేరుమల్ల మాట్లాడుతూ డా.బీ.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం 1949 నవంబర్ 26 న సమర్పించబడి ఆమోదించబడిందని ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతిఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భారత రత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ గొప్పతనం, వారి వల్ల మనం పొందిన రాజ్యాంగ ఫలాలను గురించి, వారు భారతదేశానికి చేసిన సేవలను గురించి పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రమణ విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సలీం భాష విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాలమ్మ, అరుణా విజయ భారతి,లలితమ్మ, సరోజినిదేవి, షంషాద్ బేగం, వెంకటేశ్వర్లు, నాగశేషులు, రామిరెడ్డి, నాన్ టీచింగ్ స్టాఫ్ మురళీ కృష్ణ , పాములేటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

విశాలాంధ్ర బనగానపల్లె: 9వ భారత రాజ్యాంగ ది నోత్సవం కార్యక్రమాన్ని కళా శాలలో అర్థశాస్త్ర అధ్యా పకుడు ఎం రామన్న ఆధ్వ ర్యంలో ప్రిన్సిపాల్ స్వర్ణలతా దేవి అధ్యక్షతను నిర్వహిం చారు. అధ్యాపకుడు రామన్న మాట్లాడుతూ 2015 నవంబర్ 26న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 125వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రారంభించారని ఆ రోజు నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏటా నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ రోజు మనం స్వేచ్ఛగా సమానత్వంగా సంతోషంగా జీవిస్తున్నాము అంటే దానికి కారణం భారత రాజ్యాంగమే అని తెలిపారు.ఇందులో భాగంగా కళాశాలలోని విద్యార్థులకు ఉపన్యాసాల పోటీని నిర్వహించి గెలుపొందిన వారికి బహుమానాలు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులందరిచే భారత రాజ్యాంగ ప్రవేశ పీఠికను పలికించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అధ్యాపకులు ఉమామహేశ్వర్ రెడ్డి, వెంకటనారాయణ, బడే సాహెబ్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై దాడి- 12 మంది అరెస్ట్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు రాబడిన కచ్చితమైన సమాచారంతో ఫ్యాక్షన్ జోన్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సిసిఎస్, స్పెషల్ పార్టీ సిబ్బంది టీములుగా ఏర్పడి మహానంది మండలం నందిపల్లి గ్రామ పొలిమేరలో ఒక చెట్టు కింద 12 మంది పేకాట ఆడుతుండగా వారిపై రైడ్ చేసి వారిని పట్టుకుని విచారించగా వారు అందర్-బాహర్ అను పేకాట జూదం ఆడుచున్నరని వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 8,23,900/- రూపాయల నగదు, ఒక కారు, ఒక మోటార్ సైకిల్, 10 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.